

ముగ్గులు
అనామకుడు

# ప్రవాసం

అనామకుడు



కాహిని బుక్‌ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

**RAMANEEYAM** *(Anthology of Short Stories)*
*by* **ANAAMAKUDU**

First Edition : January, 2006

Publication No. 62

© Dr. A.S. Ramasastri

*Cover Design :*
BAPU

*Illustrations :*
*Bali, Chandra, Chandu, Gopi, Karunakar and Ponnapalli*

*Produced & Published by :*
**Vahini Book Trust (V.B.T.)**
1-9-286/3, Vidyanagar
Hyderabad - 500 044.

A
Service Oriented
Institution
Administrated
by
Y.V.S.R.S. SAI

*For Copies :*
Vahini Book Trust, 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044.
Visalandhra Book House, Bank Street, Hyderabad & Other Branches
Navodaya Book House, Opp: Aryasamaj Mandir, Badi Chowdi, Hyderabad
Navayuga Book House, Sultan Bazar, Hyderabad.
Navodaya Publishers, Governorpet, Vijayawada.

*Typesetting:*
**Rachana Entinti Patrika,** Hyderabad - 500 044

*Text & Title Printed at :*
**Charita Impressions,** 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

No. of Pages : 104

Price : Rs. 40/- US $ : 4

ISBN :

(గాయత్రీ) దేవీ!

నేనైన నీకు

నీవైన నేను

- (రామం) బావ

# కృతజ్ఞతలు

ముందుమాట రాసిచ్చిన రమణగారికి –

ముఖచిత్రం గీసిచ్చిన బాపుగారికి –

ముచ్చటగా అచ్చేసిన శాయిగారికి –

హృదయపూర్వక కృతజ్ఞతలు

**అనామకుడు**

## ముందుగా....

❖ దాంపత్య ఋతుసంహారము........ ముళ్ళపూడి వెంకటరమణ ....... 6

## కథాక్రమం....

❖ రమణీయం ........................................................ 8

❖ న యయౌ న తస్థౌ .................................................. 20

❖ అంకురం .......................................................... 27

❖ ఓ దశాబ్దం ........................................................ 37

❖ మధురం.... మధురం.... ............................................ 48

❖ చతుర్థాంకం ...................................................... 54

❖ అవునా? .......................................................... 69

❖ అలిగిన వేళ ...................................................... 77

❖ వానప్రస్థం ........................................................ 84

*అనుబంధ కథ :*

❖ ఏకపత్నీవ్రతం .................................................... 95

# దాంపత్య ఋతుసంహారము

కొన్ని రచనలు వడియాలు పెట్టినట్టుంటాయి.

కొన్ని జంతికలు పోసినట్టుంటాయి.

కొన్ని మాత్రం ముగ్గులు వేసినట్టుంటాయి.

పై రెండూ తింటే కరుసైపోయినట్టే –

ఇవాళ వేసే ముగ్గులు చూస్తూండగా రేపులోపు చెదురుతాయి; చెరుగుతాయి. లేకపోతే కొత్త ముగ్గులు రావు గదా. అంచేత ముగ్గులు చెదరడం, చెరగడం సహజం – అవసరం. అదే జీవితం!

ఇంతకీ ముగ్గుల రంగేమిటీ?

వైటా? బ్రౌనా? రెండు కలిస్తేనే రూపం కదా. దాంపత్య తాంబూల రాగం అదే గదా!

"నిన్న" కన్న బిడ్డ "ఇవాళ".

"ఇవాళ"లు – రేపటికి పేరెంట్సూ, ఎల్లుండికి తాతలూ అవ్వలూను. ఏడాదికి ఆరు ఋతువులున్నట్టే ఆలుమగల దాంపత్య కాలచక్రంలోనూ వుంటాయి.

పెళ్ళి, సంతోషం, సంసారం, సంగరం, సంతానం, సంతృప్తి అనే మజిలీల మీదుగా – కామం పెరిగి, విరిగి, తరిగి నిష్కామభరితమైన స్నేహంగా, ప్రేమగా పరివర్తనం చెంది పండడమే దాంపత్య జీవన ఋతుచక్రం. దాలిగుంట మీద పాలదాకలో పాలు నిదానంగా కాగి, మరిగి, పొంగి పొంగి, కుంగి స్థిరపడి ఎర్రడాలు మీగడ తేలడం దాంపత్య సౌభాగ్యం.

ఏవిటలా చదవడం ఆపి, కళ్లు తేలేస్తున్నారు?

సరదానంద వాక్యాలు గంభీరానంద సన్యాసానంద ప్రసంగ పాఠాల్లా కనబడుచున్నాయా? ఏం లేదు. ప్రేమలో పడడం, పెళ్లాడడం, కామించడం, రెచ్చిపోవడం, అలిసి పోవడం, క్రమంగా కోరికలు వెలిసి పోవడం – కొండొకచో కలుపు గడ్డి కల్పవృక్షంలా కనబడడం, తేలిగ్గా నాలిక్కరుచు కోవడం, నవ్వుకోవడం – ఇదీ వరస! ఇదే తాత్పర్యం!!

సీతారాముళ్లనే బావామరదళ్ల – ధరిమిలా ఆలూ మగళ్ల – ఆ పైన తల్లీతండ్రుళ్ల – ఆ పిమ్మట అవ్వాతాతళ్ల కథలివి. వీళ్ళందరూ కలిపి ఇద్దరే!

చిన్న చిన్న ఉబలాటాల ఆరాటాల పోరాటాల చెల గాటాల పరీమళాల (నీ జుట్టు నిశి – నీ ముఖం శశి; కళ్లు మూస్తే మొగ్గలు – తెరిస్తే పువ్వులు) ఘుమ ఘుమ లతో నోరూరించే – తింటే 'వ–హల్వా' అనిపించే ఆలుమగల ముత్యాల ముగ్గులు. విశేషం ఏమిటంటే సుద్ద ముగ్గుల్లా ఈ ముగ్గులు చెదరవు. చెరగవు.

ఇవి హృదయాకాశంలో అ–క్షరాలు. ఆరంభంలో ఆలుమగల కసి ముద్దులు. ఆనక అమ్మానాన్నల పసి ముద్దులు. ఆ తరువాత అవ్వాతాతల బోసి నవ్వుల ముగ్గులు.

ఇవి రాసిన అనామకుడికీ, రాయించిన అనామికకూ... శతమానంభవతి!



(ముళ్ళపూడి వెంకటరమణ)

# రమణీయం

**"కా**ఫీ" అంది సీత నెమ్మదిగా.

"ఊఁ" అన్నాడు పేపర్లోంచి తలెత్తకుండా రామం.

"కాఫీ" అంది సీత స్వరం కొంచెం పెంచి.

"ఊఁ" అన్నాడు అదే ఫోజులో, అదే స్వరంతో రామం.

"కాఫీ" అని మళ్ళీ అని తను అన్నదానికి భౌతికమైన ఋజువుగా కాఫీ కప్పుని అందించింది సీత.

తన కళ్ళకీ, పేపర్లోని అక్షరాలకీ మధ్యన అడ్డంగా వచ్చిన కాఫీ కప్పుని అందుకుని, పక్కన పెట్టేసి, మళ్ళీ పేపరు చదవడంలో మునిగిపోయాడు రామం.

"ఏముందందులో?" అని అడిగింది సీత కుర్చీలో కూర్చుంటూ.

ఆ ఇంటి మొత్తానికి గాలీ, వెలుతురూ వచ్చే అవకాశం ఉన్న ఒకే ఒక్క చోటు ఆ బాల్కనీ. ఓ ఆదివారం ఉదయం ఆ బాల్కనీలో, ఓ కుర్చీలో కూర్చుని పేపరు చదువు కుంటున్నాడు రామం. అతనికి ఎదురుగా ఉన్న ఇంకో కుర్చీలో కూర్చుంది సీత.

"కాఫీ" అన్నాడు రామం.

"నేనడిగింది కప్పులో ఏముందని కాదు, పేపర్లో ఏముందని?" అంది సీత.

"ఏమో" అన్నాడు రామం.

"ఏముందో తెలియనప్పుడు దాన్ని చదవడం ఎందుకు?" అనడిగింది సీత.

"ఏముందో తెలిస్తే ఇంక చదవడం ఎందుకు? తెలియదు కాబట్టే చదవడం" అన్నాడు రామం.



"చదివితే ఏం తెలుస్తుంది? ఏమీ లేదనా –" అని పేపరు లాక్కుని పక్కన పడేసి కాఫీ కప్పు అందించింది సీత.

కాఫీ ఓ గుక్కెడు తాగి, పక్కన పెట్టి, –

"నీ మొహంలా ఉంది" అన్నాడు రామం.

"ఏం తక్కువయింది?" అంది సీత.

"బొట్టు" అన్నాడు రామం.

వెంటనే వేలితో నుదిటిని ఒకసారి తడుముకు చూసుకుని, "మొహం కడుకున్నాక బొట్టెట్టుకోవడం మర్చిపోయినట్లున్నాను" అని తనలో తాను అనుకుంటున్నట్లు రామంతో అని మంగళసూత్రాల్నొకసారి కళ్ళ కద్దుకుని, బొట్టు తొందరగా పెట్టుకోవాలన్న సదుద్దేశ్యంతో కుర్చీలోంచి లేచి వెనక్కి గిరుక్కున తిరిగింది.

ఎంత స్పీడుగా ఏ పని చెయ్యాలో తెలిసిన కాళ్ళూ, చేతులూ సీత సదుద్దేశ్యంతో ఏకీభవించి సహకరించాయి కానీ, సీత జడ మాత్రం, సీత వెనక్కి తిరిగిన వేగానికి పైకి లేచి, రామం కళ్ళకి తగిలింది.

"సీతా" అన్నాడు బాధగా రామం.

"ఏమయింది?" అంది మళ్ళీ ఇటు తిరిగి సీత. ఆ తిరగడంలో వెనకునున్న జడ ముందుకొచ్చింది.

సీత ఎంత పొడుగుందో అందులో సగం కన్న ఎక్కువ పొడుగుంది సీత జడ. సీత జడ ఎంత లావుందో అంతకు రెండింతలు కన్నా తక్కువ లావుంది సీత.

"జడ...." అన్నాడు కళ్ళను చూపిస్తూ రామం.

"తగిలిందా" అంటూ రామం దగ్గరికి నడిచి, అతని కళ్ళకు దగ్గరగా తన పెదాలను తీసికెళ్ళి ఊది, "ఏం చెయ్యనీ జడను" అని అంటూ జడని వెనక్కి వేసుకుని లోపలకు నెమ్మదిగా నడుస్తూ, "బోయ్‌కట్ చేయించుకోనా?" అని అడిగింది సీత.

జడ లేని సీతను ఊహించుకుందామని కళ్ళు మూసుకుని, ఆ రూపం ఊహించుకోలేక కళ్ళు తెరిచాడు రామం.

ఎదురుగా కుర్చీలో కూర్చునుంది సీత.

"ఎలా వచ్చావు?" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఇలా" అంది లోపలి గదిలోంచి బాల్కనీలోకి వచ్చేదారిని చూపిస్తూ సీత.

"నేనడిగింది దారి కాదు. నడిచిన అలికిడి వినపడకుండా ఎలా వచ్చావు?" అని అడిగాడు రామం.

"ఈ ప్రపంచంలో వినిపించని సవ్వడులెన్నో ఉన్నాయి" అంది సీత ఓ జీవిత

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=96